


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 5 నవంబర్ 2025

పేజీలు 8








పాలిటి

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి

ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్

# సిలబస్ భారం తగ్గింది...

బయాలజీ ★ జాగ్రఫీ ★ Reasoning ★ ఎకానమి




సివిల్స్‌కు వేళాయె...!



ఎన్నికల సంస్కరణలు

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్**

# సిలబస్ భారం తగ్గింది...

**ఎ.పి.పి.ఎస్సి కి చెందిన నూతనంగా రాబోయే గ్రూప్ వన్ నోటిఫికేషన్‌లో ప్రిలిమ్స్ సిలబస్ భారం సగానికి సగం తగ్గిపోనుంది. ప్రిలిమ్స్ లేదా స్క్రీనింగ్ టెస్ట్‌కి చెందిన జనరల్ స్టడీస్ మరియు మెంటల్ ఎబిలిటీలన్నింటినీ ఒకే పేపర్‌లో కుదించి చాలా వరకు సిలబస్‌ని తగ్గించారు. 150 మార్కులకి గాను ఒక్కో సబ్జెక్టుకి 20 మార్కుల చొప్పన కేటాయించారు.**

గతంలో అయితే ఒక్క స్క్రీనింగ్ టెస్ట్‌కే రెండు పేపర్లు, ఒక్కో పేపర్ 120 మార్కులు మరియు నెగిటివ్ మార్కులు అదనం. దీనివల్ల ఉద్యోగార్థులు చాలా భారంగా ఫీలవ్వాల్సిన పరిస్థితి. గతంలో 120 మార్కుల స్క్రీనింగ్ టెస్ట్ రెండో పేపర్‌లో 60 మార్కులకు గాను జనరల్ మెంటల్ ఎబిలిటి, అడ్మినిస్ట్రేటివ్ & సైకలాజికల్ ఎబిలిటిస్ అనే సబ్జెక్టు ఉండేది. ప్రశ్నలు కఠినంగా ఉండేవి. కనుక రానున్న గ్రూప్ వన్ నోటిఫికేషన్‌కి సంబంధించి ఒకే స్క్రీనింగ్ టెస్ట్ ఏర్పాటు చేయడం అనేది నిజంగా సీరియస్‌గా ప్రిపేరయ్యే ఉద్యోగార్థులకు మంచి అవకాశం.



కొత్త సిలబస్‌ని మనం కనుక అధ్యయనం చేస్తే ఎనిమిది సబ్జెక్టులు మాత్రమే మనం చదవాల్సి ఉంది. ఆ ఎనిమిది సబ్జెక్టులు కూడా సింప్లిఫై చేసేసారు. ఉదాహరణకు గతంలో పాలిటీ విభాగాన్ని తీసుకుంటే, కాన్‌స్టిట్యూషన్ పాలిటీ, సోషల్ జస్టిస్ మరియు ఇంటర్నేషనల్ రిలేషన్స్ అని ఉండేది. ఇప్పుడు ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ మరియు పాలిటీ అనేసారు. అలానే మెంటల్ ఎబిలిటీలో గతంలో 60 మార్కులకు గాను 17 విభాగాలున్నాయి. లాజికల్ రీజనింగ్ నుండి ప్రాబ్లమ్స్ సాల్వింగ్ వరకు ఇలా చాలా వరకు జనరల్ స్టడీస్ స్క్రీనింగ్ సిలబస్‌ని సింతసైజ్ చేసారు.

ఇపుడు మనం రానున్న గ్రూప్ వన్ (ఎపిపిఎస్సీ) ప్రిలిమ్స్ సిలబస్‌ని గనక ఒకసారి చూద్దామా? 1) నంబర్ ఆఫ్ క్వశ్చన్స్ 150. (2) నంబర్ ఆఫ్ డ్యూరేషన్ మినిట్స్ 150 (3) నంబర్ ఆఫ్ మార్క్సు 150. (4) నెగిటివ్ మార్కులు ఉన్నాయి.(ప్రతి తప్పు సమాధానానికి 1/3వ వంతు మార్కులు తగ్గిస్తారు) (5) ఇండియన్ హిస్టరీ - 20 మార్కులు (6) ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ - 20 మార్కులు, (7) ఇండియన్ ఎకానమీ & ప్లానింగ్ - 20 మార్కులు (8) ఇండియన్ & వరల్డ్ జాగ్రఫీ - 20 మార్కులు(9) సైన్స్ & టెక్నాలజీ & ఎన్విరాన్‌మెంట్ - 20 మార్కులు(10) కరంట్ ఈవెంట్స్ & రీజనల్, నేషనల్ & ఇంటర్నేషనల్ ఇంపార్టెన్స్- 20 మార్కులు (11) జనరల్ మెంటల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, ఎనలైటికల్ ఎబిలిటి డెసిషన్ మేకింగ్ & ప్రాబ్లం సాల్వింగ్ - 20 మార్కులు.(12) డాటా ఇంటర్‌ప్రిటేషన్ - 10 మార్కులు.

సరిగ్గా చదువుకునే వారికి జనరల్ స్టడీస్‌ని గట్టెక్కించే వారికి ఇది మంచి సిలబస్.

**ఇప్పటి నుండే మెయిన్స్ ప్రిపేరవ్వాలా? లేదా ఓన్లీ స్క్రీనింగ్ టెస్ట్‌కే ప్రిపేరవ్వాలా?**

26 సంవత్సరాల అనుభవంతో నేను చెప్పగలను, అదేమిటంటే, మీరు గ్రూప్ వన్ రాయాలని బలంగా అనుకుంటే, కష్టపడి కాన్సెప్ట్‌ని గ్రహిస్తాము అనుకుంటే, రైటింగ్ స్కిల్స్‌ని ఇంప్రూవ్ చేసుకోగలను అనుకుంటే, సీరియస్‌గా గ్రూప్ వన్ కొట్టాలనుకుంటే, మీరు ప్రిపరేషన్‌ని మెయిన్స్ నుండి ప్రారంభించాలి. ముందు మెయిన్స్‌లోని ముఖ్యమయిన ఐదు పేపర్లలో ప్రిలిమ్స్ నాటికి, వింటున్నారా? ప్రిలిమ్స్ నాటికి కనీసం నాలుగు మెయిన్స్ పేపర్లు పూర్తి చేసుకొని ఉండాలి. మరోపక్క ప్రిలిమ్స్ లోని ఎనిమిది పేపర్లు కూడా చదువుకుంటూ పోవాలి.

చాలామంది ఉద్యోగార్థులు చేసేదేమంటే, ముందు ప్రిలిమ్స్ పూర్తి కావాలి కదా! ప్రిలిమ్స్ పూర్తయితేనే కదా! మెయిన్స్ రాసేది అనే ధృడమయిన నిర్ణయంతో ఉంటారు. వీరితో మనం ఏకీభవించవచ్చును కానీ కఠినమయిన పరిశీలన ఏమంటే, ఒకసారి మీరు ప్రిలిమ్స్ పాస్ అయితే, మీకు నేను అతిపెద్ద కంగ్రాట్స్ చెప్పగలను. కానీ.... కానీ.... మెయిన్స్‌కి సమయం చాలదు. ప్రిలిమ్స్‌కి-మెయిన్స్‌కి గట్టిగా సమయం ఒక 50 రోజులు మాత్రమే ఉంటుంది. లేదూ ..రెండు నెలలు వేసుకోండి. ఈ రెండు నెలల్లో మీరు మెయిన్స్‌కి చెందిన ఐదు పేపర్లు ప్రిపేరవ్వగలరా? వీటికి అదనంగా క్వాలిఫై పేపర్లు ఇంగ్లీష్ మరియు తెలుగు. రెండు నెలల్లో మెయిన్స్‌కి ప్రిపేరయి గ్రూప్ వన్ జాబ్ కొట్టినవారు ఎవరయినా ఉన్నారా? ఈ లోకంలో. ఒకసారి ప్రాక్టికల్‌కి రండి. దీనివలన అంటే, నేను గ్రూప్‌వన్ గట్టిగా కొట్టాలి. కానీ ముందు ప్రిలిమినరీ మాత్రమే చదువుతాను అన్న థియరీ వల్ల ఆ ప్రిలిమ్స్‌ని మీరు గట్టెక్కినా, ఆనక రెండు నెలల్లో మెయిన్స్‌ని గెలవగలరా? కాన్ఫిడెన్స్ ఇవ్వండి, మీరు ప్రిలిమ్స్ గట్టెక్కి మెయిన్స్ రాకపోతే, ఆ ప్రిలిమ్స్ వరకు చదివిన మూడు నాలుగు నెలలు ఎఫర్ట్స్ వృథా అనను కానీ గ్రూప్ వన్ సాధించాలన్న లక్ష్యం తొలిదశలోనే నీరు కారిపోతుంది కదా! కనుక అనుభవంతో చెపుతున్నాను, గ్రూప్ వన్ సాధించాలంటే ముందుగా మెయిన్స్ ప్రిపరేషన్‌పై కూర్చొని, సమాంతరంగా ప్రిలిమ్స్ కూడా చదువుకుంటూ పోవాలి.

సివిల్స్‌కి ప్రిపరేషన్ చేసేవారు ఒక ప్రిలిమ్స్‌కే ప్రిపేరవ్వరు. ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్‌కి కలిపి శిక్షణ తీసుకుంటారు. కనుకనే సర్వీసులు సాధిస్తారు. మనమేమో గ్రూప్ వన్‌కి సంబంధించి ప్రిలిమ్స్‌కి మాత్రమే చదువుతూ ప్రిలిమ్స్ అయితేనే మెయిన్స్‌కి బయలుదేరతాము, కనుకనే మన సక్సెస్ శాతం తక్కువగా ఉంటుంది.

సరే, ఎ.పి.పి.ఎస్సీ నుండి వచ్చే నోటిఫికేషన్‌లలో ముందు వరుసలో ఉండేది గ్రూప్ వన్ నోటిఫికేషన్. కనుక కంగారు కంగారుగా నిర్ణయాలు తీసుకోకుండా మన ప్రిపరేషన్ స్కిల్స్ మరియు మన ఎఫర్ట్స్‌ని అంచనా వేసుకొని గ్రూప్ వన్ ప్రిపేరవ్వాలి. ఫైనాన్షియల్‌గా పరవాలేదనుకుంటే పూర్తికాలం కూర్చొని ప్రిపేరవ్వండి. ఎంత కాలం? అని మీరు అనుకుంటే అది కుటుంబ పరిస్థితులపై, ప్రభుత్వాలు ఇచ్చే నోటిఫికేషన్‌లపై ఆధారపడి ఉంటుంది. ఏది ఏమయినా, ఆశావాదంగా ఉందాం. ఏదయినా ఒక చిన్న జాబ్ చేసుకుంటూనే ప్రిపేరవుదాము.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**SCHEME FOR EXAMINATION FOR RECRUITMENT TO THE POSTS FALLING UNDER GROUP-I SERVICES**

**SCREENING TEST - WRITTEN EXAMINATION (OBJECTIVE TYPE)**

| Subject | No. of Questions | Duration Minutes | Maximum Marks |
|---|---|---|---|
| **Screening Test (Objective Type)**<br>A. Indian History - 20 Marks<br>B. Indian Constitution & Polity - 20 Marks<br>C. Indian Economy & Planning - 20 Marks<br>D. Indian & World Geography - 20 Marks<br>E. Science, Technology & Environment - 20 Marks<br>F. Current Events of Regional, National and International Importance - 20 Marks<br>G. General Mental Ability, Logical Reasoning and analytical ability, Decision making and Problem Solving - 20 Marks<br>H. Data Interpretation - 10 Marks | 150 Questions | 150 Minutes | 150 Marks |

N.B. : **NEGATIVE MARKS :** As per G.O. Ms. No. 235, Finance (HR-I, Plg. & Policy) Dept., Dt. 06-12-2016, for each wrong asnwer will be penalized with 1/3rd of the Marks prescribed for the question.

**గ్రూప్ -1 పాత సిలబస్**

**ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION::VIJAYAWADA**
**NOTIFICATION NO.12/2023**
**SCHEME OF EXAMINATION FOR GROUP-I SERVICES**
**SCREEING TEST - WRITTEN EXAMINATION (OBJECTIVE TYPE)**
(As per G.O.Ms.No.158, General Administration (Ser-A) Dept., dt: 26-12-2018)

| Subject | No. of Questions | Duration Minutes | Maximum Marks |
|---|---|---|---|
| Screening Test (Objective Type) Paper -I<br>General Studies. This paper consists of 04 parts i.e., ABCD each part carries 30 marks<br>A. History and Culture.<br>B. Constitution polity, Social Justice and International relations.<br>C. Indian and Andhra Pradesh Economy And Planning.<br>D. Geography. | 120 Questions | 120 Minutes | 120 Marks |
| Screening Test (Objective Type) Paper -II<br>General Aptitude<br>This paper consists 2 parts i.e., A and B each part carries 60 Marks (Part-A - 60 Marks, Part -B (i) - 30 Marks and B (ii) - 30 Marks).<br>A. General Mental Ability, Administrative and Psychological Abilities.<br>B. (i) Science and Technology<br>(ii) Current events of Regional, National and International importance | 120 Questions | 120 Minutes | 120 Marks |

**N.B:** NEGATIVE MARKS: As per G.O. Ms. No.235, Finance (HR-I, Plg & Policy) Dept.,Dt.06/12/2016, for each wrong answer will be penalized with 1/3rd of the marks prescribed for the question.

**MAINS - WRITTEN EXAMINATION (DESCRIPTIVE TYPE)**

| | | | |
|---|---|---|---|
| **Paper in** Telugu | Qualifying Nature | 180 minutes | 150 Marks |
| **Paper in** English | Qualifying Nature | 180 minutes | 150 Marks |
| **Paper - I**<br>General Essay - on contemporary themes and issues of regional, national and international importance. | - | 180 minutes | 150 Marks |
| **Paper-II**<br>History and Cultural and Geography of India and Andhra Pradesh | - | 180 minutes | 150 Marks |
| **Paper -III**<br>Polity, constitution, Governance, Law and Ethics | - | 180 minutes | 150 Marks |
| **Paper -IV**<br>Economy and Development of India and Andhra Pradesh | - | 180 minutes | 150 Marks |
| **Paper -V**<br>Science, Technology and Environmental Issues | - | 180 minutes | 150 Marks |
| **INTERVIEW** | | | 75 Marks |
| **TOTAL MARKS** | | | **825 Marks** |



# ఇండియన్ పాలిటీ

## భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు**
(Fundamental Rights)
**మాదిరి ప్రశ్నలు**

**(గత వారం తరువాయి...)**

**3. భారత రాజ్యాంగం Article 19 కింద భారత పౌరులకు ఇస్తున్న స్వేచ్ఛలలో ఏవి సరైనవిగా ఉన్నాయి?**

I. వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ (Freedom of Speech & Expression)
II. శాంతియుత సమావేశాలు నిర్వహించే స్వేచ్ఛ (Freedom of Peaceful Assembly)
III. సంఘాలు లేదా యూనియన్లను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ (Freedom of Association)
IV. దేశంలో ఎక్కడైనా స్వేచ్ఛగా సంచరించడానికి హక్కు (Freedom of Movement)
V. దేశంలో ఎక్కడైనా స్థిర నివాసాన్ని ఎంచుకునే హక్కు (Right to Residence)
VI. ప్రభుత్వ పాలనపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయరాదు


a) I, II, III, IV, V
b) I, II, III, IV c) I, II, III, V
d) II, III, IV, V

సరైన సమాధానం:
a) I, II, III, IV, V

వివరణ:
Article 19 భారత పౌరులకు 6 ప్రధాన స్వేచ్ఛలు ఇస్తుంది:
1. వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి స్వేచ్ఛ
2. శాంతియుత సమావేశాలు నిర్వహించడానికి స్వేచ్ఛ
3. సంఘాలు / యూనియన్లను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ
4. దేశంలో ఎక్కడైనా స్వేచ్ఛగా సంచరించడానికి హక్కు
5. దేశంలో ఎక్కడైనా స్థిర నివాసాన్ని ఎంచుకునే హక్కు
6. వృత్తి / ఉద్యోగాన్ని ఎంచుకునే స్వేచ్ఛ (Freedom to practice any profession, or to carry on any occupation, trade or business)

**4. భారత రాజ్యాంగంలోని Articles 23, 24 కింద వాక్యాలలో ఏవి సరైనవి?**

I. Article 23 ప్రకారం, బలవంతపు శ్రమ (వెట్టి చాకిరి), బానిసత్వం మరియు మానవ విక్రయం నిషేధం.
II. Article 23 లో 'బేగార్' అనే పదాన్ని ఉపయోగించారు, దీని అర్థం అనగా ఫ్యాక్టరీలో 14 సంవత్సరాల లోపు పిల్లల పనిచేయించడం.
III. Article 24 ప్రకారం, 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో పనిచేయించడం నిషేధం.
IV. Article 24 అనేది ఫ్యాక్టరీలు, గనులు మరియు బీడికార్మికుల కోసం మాత్రమే వర్తిస్తుంది.




V Article 24 ద్వారా మానవ గౌరవం మరియు శ్రమ గౌరవాన్ని కాపాడే హక్కును నిర్ధారించారు.

a) I, II, III b) I, III, V
c) II, IV, V d) I, III, IV

సరైన సమాధానం:
b) I, III, V

వివరణ:
- Article 23 - బలవంతపు శ్రమ, బానిసత్వం, మానవ విక్రయం నిషేధం.
- Article 23 లో 'బేగార్' – బేగార్ అనగా వెట్టి చాకిరి, ఇది పిల్లల పనికి ప్రత్యేకం కాదు.
- Article 24 – 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాల్లో పనిచేయించడం నిషేధం.
- Article 24 – ఫ్యాక్టరీ, గనులు, బీడికార్మికులు మాత్రమే కాదు అన్ని కర్మాగారాలకు వర్తిస్తుంది.
- Article 24 – మానవ గౌరవం మరియు శ్రమ గౌరవాన్ని కాపాడే హక్కు

**5. భారత రాజ్యాంగంలోని Articles 25–28 కిందని వాక్యాలలో ఏవి సరైనవి?**

I. Article 25 ప్రకారం, ప్రతి వ్యక్తికి ఏ మతాన్నైనా స్వేచ్ఛగా స్వీకరించే, అనుసరించే మరియు ప్రచారం చేసే హక్కు ఉంది.
II. Article 26 ప్రకారం, మత సంస్థలు తమ వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించవచ్చు.
III. Article 27 ప్రకారం, మత సంబంధిత ప్రచారం కోసం మాత్రమే పన్నులు విధించవచ్చు.
IV. Article 28 ప్రకారం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మత బోధన పూర్తిగా నిషేధించబడలేదు.

a) I, II, b) I, II, III
c) II, III, IV d) I, III, IV

సరైన సమాధానం:
a) I, II,

వివరణ:
- Article 25 - వ్యక్తికి ఏ మతాన్నైనా స్వేచ్ఛగా స్వీకరించడానికి, అనుసరించడానికి, ప్రచారం చేసుకోవడానికి హక్కు ఉంది.
- Article 26 – మత సంస్థలకు తమ వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించుకునే హక్కు ఉంది.
- Article 27 – మత ప్రచారం కోసం పన్నులు విధించరాదు, కానీ III వక్యం తప్పుగా "కేవలం మత ప్రచారం కోసం మాత్రమే పన్నులు విధించవచ్చు" అని చెప్పటం తప్పు.
- Article 28 – ప్రభుత్వ విద్యాసంస్థల్లో మత బోధన నిషేధం ఉంది

**6. భారత రాజ్యాంగంలోని "సమానత్వ హక్కు" (Right to Equality) గురించి క్రింది వాక్యాలలో సరైనవిని ఎంచుకోండి ?**

I. Article 14 చట్టం ముందు ప్రతి ఒక్కరికీ సమానత్వాన్ని హామీ ఇస్తుంది.
II. Article 15 మతం, కులం, లింగం లేదా జన్మస్థల ఆధారంగా వివక్షను అనుమతిస్తుంది.
III. Article 16 ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలను నిర్ధారిస్తుంది.
IV. Article 17 అంటరానితనాన్ని రద్దు చేసి, దానిని శిక్షార్హమైన నేరంగా పేర్కొంది.
V. Article 18 బిరుదులను రద్దు చేసింది, కానీ పద్మ అవార్డులకు మినహాయింపు ఉంది.

a) I, III, IV b) I, III, V
c) I, III, IV, V
d) I, II, IV, V

సరైన సమాధానం c) I, III, IV, V

వివరణ :
I. Article 14 ప్రతి వ్యక్తికి చట్టం ముందు సమానత్వాన్ని హామీ ఇస్తుంది.
II. Article 15 వివక్షను నిషేధిస్తుంది, అనుమతించదు.
III. Article 16 ప్రభుత్వ నియామకాలలో సమాన అవకాశాలను నిర్ధారిస్తుంది.
IV. Article 17 అంటరానితనాన్ని రద్దు చేసి, దాన్ని నేరంగా ప్రకటించింది.
V. Article 18 బిరుదులను రద్దు చేసిందిబీ కానీ గౌరవపూర్వక అవార్డులు (Padma Awards) మినహాయింపులో ఉన్నాయి.

సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**10. సమగ్ర సమతౌల్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చిన ఆర్థిక వేత్త ఎవరు?**

ఎ. మార్షల్ బి. వాల్రస్
సి. పీగూ డి. డాల్టన్ (బి)

**1. సబ్సిడీలు :**
- సబ్సిడీ అనేది ఒక వ్యక్తి, వ్యాపారం లేదా సంస్థకు సాధారణంగా ప్రభుత్వం అందించే ప్రయోజనం.
- ఉత్పత్తి సంస్థలు వారు అమ్మే వస్తువుల ధరలను తగ్గించి ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని సహాయాన్ని 'సబ్సిడీలు' అంటారు.
- ప్రభుత్వం వస్తుసేవలను కొనుగోలు చేయకుండానే ఉత్పత్తి సంస్థలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సబ్సిడీలు అంటారు.
- ఒక నిర్దిష్ట లక్ష్యధర మరియు వాస్తవానికి కొనుగోలు దారు చెల్లించే మార్కెట్ ధర మధ్య గల వ్యత్యాసాన్ని సబ్సిడీ అంటారు.
- సబ్సిడీలనే రాయితీలు అని కూడా అంటారు.
- సబ్సిడీలు / రాయితీలు అనేవి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉండవచ్చు.
- సబ్సిడీలు/ రాయితీలు కొన్ని రకాల భారాన్ని తొలగించడానికి ఇవ్వబడుతుంది.

ఉదా. : ప్రత్యక్ష రాయితీలు – నగదు మంజూరు, వడ్డీరహిత రుణాలు.
- పరోక్ష సబ్సిడీలు – బీమా, అద్దె రాయితీలు, తక్కువ వడ్డీ ఋణాలు.
- ఉత్పత్తి సబ్సిడీలు – మార్కెట్ మద్ధతు ధర.

వినియోగ సబ్సిడీలు – మార్కెట్లో వినియోగ వస్తు, సేవల ధరల తగ్గింపు.
- ఇవే కాకుండా ఎగుమతి సబ్సిడీ, దిగుమతి సబ్సిడీ, పన్ను రాయితీ, హౌసింగ్ సబ్సిడీ, ఉపాది రాయితీ, రవాణా సబ్సిడీ మొదలగునవి.

**2. భారత ఆర్థిక రంగంలో మొదటి వ్యక్తులు / సంస్థలు**
- భారతప్రణాళిక సంఘం మొదటి ఛైర్మన్ : జవహర్‌లాల్ నెహ్రూ
- ఆర్థిక సంఘం మొదటి ఛైర్మన్ : కె.సి. నియోగి
- అర్థశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన తొలి భారతీయుడు – అమర్త్యసేన్
- భారతీయ రిజర్వుబ్యాంకు తొలి గవర్నర్ – సి.డి. దేశ్‌ముఖ్
- అంత్యోదయ పథకాన్ని ప్రారంభించిన తొలి రాష్ట్రం – రాజస్తాన్
- భారతదేశంలో వాట్‌ను ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం – హర్యానా
- భారతదేశ తొలి ఆర్థిక మంత్రి – షణ్ముకం షెట్టి
- భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత తొలి ఆర్థిక మంత్రి – జాన్ మత్తాయ్
- భారతదేశంలో స్థాపించిన తొలిబ్యాంకు – హిందుస్తాన్ బ్యాంక్
- భారతదేశంలో కేంద్ర బ్యాంకు, స్థాపన గురించి మొదట ప్రస్తావించిన ఆర్థిక వేత్త – కీన్స్
- భారతదేశంలో ప్రారంభించిన మొదటి పారిశ్రామిక విత్త సంస్థ ఏది – ఐడిబిఐ
- భారతదేశంలో మొదటి స్టాక్ ఎక్సేంజ్ ముంబాయి స్టాక్ ఎక్సేంజ్
- భారతదేశంలో మొదటి ఇనుము ఉక్కు కర్మాగారాన్ని స్థాపించిన వ్యక్తి జె.డి. టాటా
- మొదటి ఫిస్కల్ కమిషన్ ఛైర్మన్ – ఇబ్రహీం రహిమ్‌తుల్లి
- భారతదేశానికి ప్రణాళిక సంఘం కావాలని మొదట సూచించినది – సుభాష్ చంద్రబోస్
- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు రాహుల్ బజాజ్
- భారతదేశంలో మొదటి స్వేచ్ఛా ఆర్థిక మండలి – కాండ్లా

**3. ప్రస్తుతం ఐఎమ్ఎఫ్ సభ్యదేశాల సంఖ్య ఎంత?**

ఎ. 180 బి. 185 సి. 189 డి. 190

వివరణ : అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్ – ఇంటర్నేషనల్ మోనిటరీ ఫండ్) 1944 జులైలో బెట్టన్ ఉడ్స్‌లో జరిగిన సమావేశంలో ఐఎమ్ఎఫ్, ఐబిఆర్‌డి స్థాపన నిర్ణయం జరిగింది. కావున ఈ రెండింటిని బెట్టన్ ఉడ్స్ కవలలు అని అంటారు.
- అంతర్జాతీయ ద్రవ్య సహకారంను పెంపొందించుటకు, చెల్లింపుల శేషంలో అసమతౌల్యమును సరిదిద్దుకొనుటకు, విదేశీ మారక రేటు స్థిరత్వమును సాధించాలనే ఉద్దేశ్యం, లక్ష్యంతో అంతర్జాతీయ ద్రవ్యనిధిని స్థాపించుట జరిగినది.
- అంతర్జాతీయ ద్రవ్యనిధిని 1945 డిసెంబరు 27న స్థాపించినప్పటికీ 1947 ఏప్రిల్1 నుండి పని చేయడం ప్రారంభించినది.
- ఐఎమ్ఎఫ్ యొక్క ఆర్థిక సంవత్సరం మే 1 నుండి ఏప్రిల్ 30.
- ఐఎమ్ఎఫ్ ప్రధాన కార్యాలయం యుఎస్ఎలోని వాషింగ్‌టన్ డిసిలో ఉంది.
- ఐఎమ్ఎఫ్ ఏర్పడినపుడు సభ్యదేశాల సంఖ్య 44 కాగా, ప్రస్తుత సభ్య దేశాల సంఖ్య 189.

ప్రస్తుతం ఐఎమ్ఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.




# సివిల్స్‌కు వేళాయె...!

**భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉద్యోగం ఏదన్నా ఉంది అంటే అది సివిల్ సర్వీసెస్ అని చెప్ప వచ్చు. ప్రజలకు సేవ చేయడంతోపాటు, పాలనలో కీలక భాగస్వామిగా ఉండే ఉద్యోగాలలో సివిల్ సర్వీసెస్ ప్రధానమైంది. సివిల్ సర్వీసెస్ పరీక్షను యుపిఎస్సి ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులు ఐఏఎస్ (IAS), ఐపీఎస్ (IPS), ఐఎఫ్ఎస్ (IFS) లతో పాటు మరొక 20 ఉద్యోగాలకు ఎంపికౌతారు. సివిల్ సర్వీసెస్ మరియు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కోసం UPSC 2026 నోటిఫికేషన్ జనవరిలో వెలువరిస్తుంది. అభ్యర్థులు తమ ప్రిపరేషన్ మాత్రం ఇప్పటినుంచే మొదలు పెట్టాలి. సివిల్స్ ప్రయాణం అంత సులభం కాదు, కానీ పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చు.**

**సివిల్ సర్వీసెస్ 2026 నోటిఫికేషన్ వివరాలు....**

1. నోటిఫికేషన్ ప్రకటించే తేదీ 14-01-2026.
2. ప్రిలిమినరీ పరీక్ష తేదీ 24-05-2026(ఒక రోజు).
3. మెయిన్స్ పరీక్ష తేదీ 21-08-2026(అయిదు రోజులు) నుండి మొదలు అవ్వును.

**ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్**

1. నోటిఫికేషన్ ప్రకటించే తేదీ 14-01- 2026
2. ప్రిలిమినరీ పరీక్ష తేదీ 24-05-2026(ఒక రోజు).
3. మెయిన్స్ పరీక్ష తేదీ 22-11-2026 (ఏడు రోజులు) నుండి మొదలౌతుంది.

**ఫీజు వివరాలు**

SC, ST, Female, PwD లకు ఫీజు లేదు. ఇతరులు 100 రూపాయల ఫీజు చెల్లించాలి.

సివిల్ సర్వీసెస్ పరీక్షను మూడు దశలలో (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) నిర్వహిస్తారు.

**ప్రాథమిక స్థాయి పరీక్ష**

సివిల్ సర్వీసెస్ మరియు ఫారెస్ట్ సర్వీసుకి కలిపి ప్రాథమిక స్థాయిలో ఒకే పరీక్ష ఉంటుంది, మెయిన్స్ మాత్రం వేరు వేరుగా ఉంటాయి. ఇలాంటి స్పష్టమైన తేదీలతో అభ్యర్థి ప్రతి క్షణం, ప్రతి రోజు తగిన విధంగా తన ప్రణాళికను తయారు చేసుకుంటే విజయం సాధించ డానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. సాధారణంగా ఈ పరీక్షకు పూర్తిగా సన్నద్ధం కావాలంటే, సంపూర్ణ అవగాహన పొందడానికి ఒకటి నుండి రెండు సంవత్సరాల సమయం అవసరం అవుతుంది. అందువల్ల మొదటి రోజు నుంచే సరైన విధానంలో చదవాలి.

**ప్రిలిమినరీ పరీక్ష సిలబస్**

**పేపర్ 1 (200 మార్కులు)**

1 కరెంట్ అఫైర్స్ జాతీయ మరియు అంతర్జాతీయ అంశాలు.
2 హిస్టరీ ఆఫ్ ఇండియా అండ్ ఇండియన్ నేషనల్ మూవ్‌మెంట్.
3 ప్రపంచం మరియు భారతీయ భూగోళ శాస్త్రం,
4 ఇండియన్ పాలిటి అండ్ గవర్నెన్స్
5 ఎకనామిక్ అండ్ సోషల్ డెవలప్మెంట్
6 ఎన్విరాన్మెంట్ అండ్ ఎకాలజీ
7 జనరల్ సైన్స్

**పేపర్ 2 - 200 (మార్కులు)**

1 కాంప్రహెన్షన్
2 ఇంటర్ పర్సనల్ స్కిల్స్, కమ్యూనికేషన్
3 లాజికల్ రీజనింగ్ అండ్ ఎనలిటికల్ ఎబిలిటీ
4 డెసిషన్ మేకింగ్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్
5 జనరల్ మెంటల్ ఎబిలిటీ
6 బేసిక్ న్యూమరసీ (నంబర్స్- రిలేషన్స్, ఆర్డర్స్ ఆఫ్ మాగ్నిట్యూడ్) డేటా ఇంటర్ప్రిటేషన్ (చార్ట్స్, గ్రాఫ్స్, టేబుల్స్, డేటా సఫిషియన్సీ మొదలైనవి). ఇవన్నీ పదో తరగతి స్థాయిలో ఉంటాయి.

**సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధం అవ్వడం ఎలా**

ప్రిలిమినరీ పరీక్షకు నోటిఫికేషన్ వెలువడిన నుండి సన్నద్ధం అవ్వడం చాలా ముఖ్యం. కరెంట్ అఫైర్స్ ప్రిలిమ్స్ పరీక్షకు ముందు ఒక సంవత్సరం వరకు, సిలబస్‌లో ఉన్న ప్రతి అంశానికి సంబంధించిన అంశా లను సేకరించి,వాటిపై సమగ్ర అవగాహన కలిగి



ఉండాలి.

**1. సిలబస్ అర్థం చేసుకోవడం**

పాలిటి, ఎకానమీ, జియోగ్రఫీ, హిస్టరీ, ఎన్విరాన్మెంట్ లాంటి సబ్జెక్ట్ లోని ప్రాథమిక కాన్సెప్ట్స్, మౌలిక అంశాలు గట్టిగా తెలుసుకోవడం.

**2. గత ప్రశ్న పత్రాల విశ్లేషణ** (Previous Year Analysis)

గత 10 సంవత్సరాల ప్రశ్న పత్రాలను గమనించాలి. ఏ అంశాలపై ఎక్కువగా ప్రశ్నలు వచ్చాయో గుర్తించాలి. ప్రతి సబ్జెక్ట్ లో వర్తమాన (Current) అంశాలపై దృష్టి పెట్టి చదవాలి. ఇది అభ్యర్థికి ఫోకస్ & ప్రాధాన్యత కేటాయించడం సులభం చేస్తుంది.

**3. సెక్షనల్ టెస్టులు మరియు గ్రాండ్ టెస్టులు**

సబ్జెక్ట్ ప్రాక్టీస్ కోసం సెక్షనల్ టెస్టులు రాయాలి. మొత్తం ప్రిపరేషన్ అంచనా కోసం గ్రాండ్ టెస్టులు రాయాలి.

ప్రతి ప్రశ్న సరళిని గమనించాలి, Multiple Choice Questions (MCQs) కి ఏ రకమైన ప్రశ్నలలో ఎంత సమయం తీసుకున్నారు, ఏ రకమైన ప్రశ్నలలో ఎక్కువ తప్పులు చేశారు అనేది చాలా ముఖ్యం.

**4. Self-Assessment**

ప్రతి టెస్ట్ తరువాత నిత్యం తనను తాను పరిశీలించాలి. ఏ సబ్జెక్ట్‌లో ఎందుకు తక్కువ మార్కులు వచ్చాయో గుర్తించాలి. కారణాలు వెతికి, మళ్ళీ రాసే మాక్ టెస్ట్‌లలో ఆ తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

**5. షార్ట్ నోట్స్, ఫ్లాష్‌కార్డ్స్, మైండ్ మ్యాప్స్**

ప్రతి సబ్జెక్ట్ కోసం క్లుప్తమైన నోట్స్ రూపొందించాలి. ముఖ్య అంశాలను ఫ్లాష్ కార్డ్స్ లేదా మైండ్ మ్యాప్స్ ద్వారా రివిజ్ చేయడం చాలా ఉపయోగకరం. ఇవి చివరి నెలలో ఫాస్ట్ రివిజన్ కోసం lifesaver అవుతాయి.

**6. ప్రిలిమ్స్ లక్ష్యం**

ప్రిలిమ్స్ లో విజయం సాధించడానికి, ముఖ్యంగా పేపర్ 1 లో 60% మార్కులు సాధించడం ముఖ్యం. ఇది అభ్యర్థి విజయం సాధించే అవకాశాలను గణనీయంగా పెంచుతుంది.

**పేపర్ 2**

పేపర్ 2 అనేది కేవలం క్వాలిఫైయింగ్ మాత్రమే, అలాగని మీరు చివరి క్షణం వరకు చూసి ప్రిపేర్ అయితే, గెలిచే అవకాశాలు చాలా తక్కువ,ఈ మధ్య కాలంలో ఐఐఎం,ఐఐటీ లాంటి ఉన్నత విశ్వ విద్యాలయాల్లో చది విన వాళ్ళు కూడా ఈ పేపర్లో విజయం సాధించలేక పోతు న్నారు. కావున ఈ పేపర్ విషయంలో చాలా జాగ్రత్త వహించడం తప్పనిసరి. ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్, రీజనింగ్ సిలబస్ లో ఉన్న ప్రతి అంశాన్ని చదివి, పూర్వ ప్రశ్న పత్రాలను గమనిస్తూ, ప్రశ్నల సరళిని అర్థం చేసుకొని,ప్రతి పాఠ్యాంశానికి సరైన పుస్తకాలను తీసు కొని, మాక్ టెస్ట్‌లు రాస్తూ ఉండాలి, స్మార్ట్‌గా చదవడం, ఎప్పటికప్పుడు రివైజ్ చేయడంతో మాత్రమే విజయం సాధించడం సాధ్యం. పేపర్ 2 లో 33 శాతం క్వాలిఫై యింగ్ మార్కులు వచ్చినట్లయితే క్వాలిఫై అయినట్లు.

అవసరమైన సమయంలో నిపుణుల సలహాలు సూచనలు తీసుకుంటూ, పేపర్ 1 అండ్ పేపర్ 2 మాక్ టెస్టులలో జరిగే తప్పులను సరిచేసుకుంటూ, మే 24 న జరిగే పరీక్షను ధైర్యంగా ఎదుర్కొంటే విజయం మీదే.

**అభ్యర్థి సివిల్స్ కాల చక్రం.**

1. ఫిబ్రవరి - మే .... ప్రిలిమ్స్ పూర్తి ఫోకస్
2. జూన్ - ఆగస్టు .... మెయిన్స్ ప్రిపరేషన్
3. సెప్టెంబర్ - జనవరి ... మెయిన్స్ రివిజన్ + ఇంటర్వ్యూ ప్రిపరేషన్

**చదవాల్సిన పుస్తకాలు**

UPSC సిలబస్ ఆధారంగా ఫౌండేషన్ కోసం ఎన్ సి ఇ ఆర్ టి(NCERT) పుస్తకాలు తప్పకుండా చదవాలి, వీటితో పాటు ప్రిలిమ్స్, మెయిన్స్ కి ఒకే రకమైన పుస్తకాలు చదవాలి, ఒక సబ్జెక్ట్ కు ఒకటి లేదా రెండు పుస్తకాలు మాత్రమే చదవాలి, చదివి క్లుప్తంగా నోట్స్ రాసుకుంటే పరీక్షకు చివరి నెలలో చాలా ఉపయోగ కరంగా ఉంటుంది.

PAPER-A భారతీయ భాష (8వ షెడ్యూల్‌లో ఉన్న భాషలలో ఒకటి) 300 మార్కులకు ఉంటుంది. PAPER-B ఇంగ్లీష్ - 300 మార్కులకు ఉంటుంది. ఇవి రెండూ క్వాలిఫైయింగ్ పేపర్లు. (25% అంటే 75/300 మార్కులు రావాలి). Any Grammer book and Previous Year Papers సరిపోతాయి.

PAPER-I Essay ... Dr. Awdhesh Singh,

PAPER-II GS-I ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, హిస్టరీ, జియోగ్రఫీ ఆఫ్ వరల్డ్, సొసైటీ

Old NCERT, Ancient- RS Sharma,
Medieval - Satheesh Chandra,
Modern - Spectrum,
Geography NCERT 6 th -12 th
Society.. NCERT & M Senthil Kumar/
Any Institute Material

PAPER-III GS-II గవర్నెన్స్, కాన్స్టిట్యూషన్, పాలిటి,(250 మార్కులకు ఉంటుంది.)

M Laxmikanth Polity and Governance /
DD Basu
IR News Paper & Pavneet Singh
సోషల్ జస్టిస్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్.
Pavneet Singh

PAPER-IV GS-III

టెక్నాలజీ, ఎకనామిక్ డెవలప్మెంట్, బయో డైవర్సిటీ, ఎన్విరాన్మెంట్, సెక్యూరిటీ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్

Indian Economy by Vivek Singh,
Environment PMF IAS
Challenges to Internal Security A Courseware, Disaster Management
Any Institute Material
Science &Technology- Ravi P Agrahari

PAPER-V GS-IV

ఎథిక్స్, ఇంటెగ్రిటీ అండ్ ఆప్టిట్యూడ్

Subba Rao/DK Balaji, Toppers Copies

( I- V పేపర్లు 250 మార్కులకు ఉంటాయి.వీటిని ర్యాంకింగ్‌కు పరిగణిస్తారు.)

- ప్రిలిమ్స్ పేపర్ II కి అరిహంత్(Arihanth) CSAT బుక్, RS అగర్వాల్ ఆప్టిట్యూడ్.
- ప్రిలిమ్స్ పూర్వ ప్రశ్న పత్రాల కోసం మృణాళ్(Mrunal) 31 ఇయర్స్ టాపిక్ వైస్ బుక్.
- మెయిన్స్ పూర్వ ప్రశ్న పత్రాల కోసం అరిహంత్ (Arihanth) చాప్టర్ వైస్ బుక్,
- ఆప్షనల్ పూర్వ ప్రశ్న పత్రాల కోసం న్యూ విశాల్ పబ్లికేషన్స్(New Vishal).
- మెయిన్స్ ప్రశ్న పత్రం హిందీ, ఇంగ్లీషులో ముద్రించ బడుతుంది, రాయడం మాత్రం ఇంగ్లీష్, హిందీ లేదా ఏదైనా ప్రాంతీయ భాషలో రాయడానికి అవకాశం ఉంటుంది.

(మెయిన్స్ పరీక్షకు సన్నద్ధత ఎలా...? వచ్చే సంచికలో...)

P. Prasant
Civils Mentor
Hyderabad



**Part A—Preliminary Examination Pattern**

| పేపర్ పేరు | ప్రశ్నల సంఖ్య | మొత్తంమార్కులు | సమయం | నెగటివ్ మార్కులు | వివరణ |
|---|---|---|---|---|---|
| Paper-I | 100*2 | 200 | 2 గంటలు | ప్రతి తప్పుసమాధానానికి 1/3 మార్కు తగ్గుతుంది | ఈ పేపర్ ద్వారా అర్హత నిర్ణయిస్తారు |
| Paper-II | 80*2.5 | 200 | 2 గంటలు | ప్రతి తప్పుసమాధానానికి 1/3 మార్కు తగ్గుతుంది | ఈ పేపర్ ఇది Qualifying Nature కనీసం 33% (67మార్కులు) రావాలి. |

- గమనిక: ప్రశ్న పత్రం హిందీ మరియు ఇంగ్లీష్ లో మాత్రమే ముద్రించబడుతుంది.
- Attempt చేయని ప్రశ్నలకు ఎలాంటి నెగటివ్ మార్కులు ఉండవు. Prelims మార్కులు Final Merit List లో పరిగణించరు.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




## పోషణ (న్యూట్రిషన్)

**1. మొక్క కణాన్ని పగులగొట్టి పూర్తి హరితరేణువును వేరు చేసింది ఎవరు?**
ఎ. పెల్లిటియర్ బి. కావన్టో
సి. ఎ & బి డి. డెనియల్ పీ ఆర్నాన్

**2. కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకునే గుణం దీనికి మాత్రమే ఉంది?**
ఎ. బెటాడిన్ బి. పారాఫిన్
సి. కెఓహెచ్ డి. మిథైలేటెడ్ స్పిరిట్

**3. గరిష్ట కిరణజన్య సంయోగక్రియ స్థానాన్ని కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?**
ఎ. జోసఫ్ ప్రీస్ట్లే
బి. ఎంగల్ మెన్ సి. జాన్ ఇంజన్ హౌజ్
డి. పెల్లిటియర్ కావన్టో

**4. జీవులకు ఆహారం దేనికోసం అవసరం?**
ఎ. పెరుగుదలకు మాత్రమే
బి. మరమ్మత్తు కోసం మాత్రమే
సి. శారీరక ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడానికి మాత్రమే
డి. పైవన్నీ

**5. మొక్కలు ఈ క్రింది వాటిని మాత్రమే తయారు చేసుకోగలుగుతాయి.**
ఎ. కార్బోహైడ్రేట్స్ మాత్రమే
బి. ప్రొటీన్స్ మాత్రమే
సి. లిపిడ్స్ మాత్రమే
డి. పైవన్నీ

**6. జోసఫ్ ప్రీస్ట్లే తన ప్రయోగంలో ఉపయోగించిన మొక్క**
ఎ. కొత్తిమీర బి. కరివేప
సి. పుదీనా డి. మెంతి

**7. వాన్ హెల్మెంట్‌కు సంబంధించినది?**
ఎ. మొక్కలకు గల గాలి సంబంధం
బి. మొక్కలకు గల వాతావరణ సంబంధం
సి. మొక్కలకు గల నీటి సంబంధం
డి. మొక్కలకు గల కాంతి సంబంధం

**8. మోల్స్ అర్ధపత్ర ప్రయోగంలో మొక్కను ఎన్ని రోజులు చీకటిలో ఉంచాలి?**
ఎ. 2 రోజులు బి. 3 రోజులు
సి. 7 రోజులు డి. 10 రోజులు

**9. వాయు వినిమయం వీటి ద్వారా మాత్రమే జరుగుతుంది?**
ఎ. ఆకులలోని పత్ర రంధ్రాల ద్వారా
బి. కాండం మీది వాయు రంధ్రాల ద్వారా
సి. వేర్ల ఉపరితలం ద్వారా
డి. పైవన్నీ

**10. కిరణజన్య సంయోగక్రియలో అంత్య పదార్థాలను గుర్తించండి?**
1. కార్బన్ డై ఆక్సైడ్ & నీరు
2. నీరు మరియు ఆక్సిజన్
3. గ్లూకోజ్
4. ఇథైల్ ఆల్కహాల్
ఎ. 1 మాత్రమే బి. 2 & 3 మాత్రమే
సి. 1 & 4 మాత్రమే డి. పైవన్నీ

**11. ఈ ప్రదేశంలో కాంతి శక్తి గ్రహించబడుతుంది.**
ఎ. గ్రానా బి. స్ట్రోమా
సి. జీవపదార్థం డి. పైవన్నీ

**12. కార్బో హైడ్రేట్స్, ప్రొటీన్స్, క్రొవ్వుల జీర్ణక్రియ ఇక్కడ పూర్తి అవుతుంది.**
ఎ. నోటిలో బి. చిన్న ప్రేగులో
సి. పెద్ద ప్రేగులో డి. ఆంత్రమూలములో

**13. క్లోరోప్లాస్ట్‌లో ఎన్ని త్వచాలు ఉంటాయి?**
ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే
సి. 3 మాత్రమే డి. 4 మాత్రమే

**14. పారామీషియం ఈ క్రింది ప్రత్యేక స్థానం ద్వారా ఆహారాన్ని గ్రహిస్తుంది.**
ఎ. ఆహార రిక్తక బి. విసర్జక రంధ్రం
సి. కణముఖం డి. మిధ్యాపాదం




**15. ఆహారనాళంలో అతి పొడవైన భాగం**
ఎ. చిన్న ప్రేగు బి. ఆహార వాహిక
సి. పెద్ద ప్రేగు డి. ఆంత్రమూలం

**16. నిష్కాంతి చర్య గురించి సరికానిది?**
ఎ. దీనికి కాంతిశక్తి అవసరం లేదు.
బి. కొన్ని మొక్కలలో కాంతి చర్యతో పాటు జరుగుతుంది.
సి. నిష్కాంతి చర్య అంటే చీకటిలో జరుగుతుందని అర్థం
డి. ఇందులో గ్లూకోజ్ అంత్యపదార్థంగా ఏర్పడుతుంది.

**17. డాడర్ విత్తనం మొలకెత్తినపుడు ఈ క్రింది వేరు ఏర్పడుతుంది.**
ఎ. పీచు వేరు బి. తల్లివేరు
సి. అంటువేరు డి. పార్శ్వ వేరు.

**18. హరితరేణువులోని ఈ భాగాల్లో గ్లూకోజ్ సంశ్లేషించబడుతుంది?**
ఎ. గ్రానా బి. స్ట్రోమా
సి. ఎ & బి డి. త్వచము

**19. పరాన్నజీవులలో కానిది**
ఎ. కస్కుట బి. పేను
సి. ఈస్ట్ డి. జలగ

**20. పూతికాహారులు కానిది**
ఎ. ఈస్ట్‌లు బి. పుట్టగొడుగులు
సి. బద్దెపురుగులు డి. రొట్టె బూజులు

**21. ఎమల్సీకరణం అంటే**
ఎ. కొవ్వు పదార్థాలను జీర్ణం చేసి చిన్న చిన్న రేణువులుగా మార్చడం
బి. పిండిపదార్థాలను జీర్ణం చేసి చిన్న చిన్న రేణువులుగా మార్చడం.
సి. ప్రొటీన్ పదార్థాలను జీర్ణం చేసి చిన్న చిన్న రేణువులుగా మార్చడం
డి. పైవన్నీ

**22. నీటి కాంతి విశ్లేషణను నిరూపించిన శాస్త్రవేత్త?**
ఎ. హిల్ బి. వాన్ హెల్మెంట్
సి. జాన్ ఇంజన్ హౌజ్ డి. లెవోయిజర్

**23. మానవునిలోని లాలాజల గ్రంథుల సంఖ్య**
ఎ. 3 మాత్రమే బి. 6 మాత్రమే
సి. 9 మాత్రమే డి. 1 మాత్రమే

24.
1. పత్రహరితం రక్తంలోని హీమోగ్లోబిన్ అనే వర్ణద్రవంలోని 'హీమ్'ని పోలి ఉంటుంది.
2. పత్రహరితంలో మెగ్నీషియం ఉంటుంది.
ఎ. 1 మాత్రమే సరి అయినది
బి. 2 మాత్రమే సరి అయినది
సి. 1 & 2 సరైనవి
డి. 1 & 2 సరికావు.

**25. ప్రొటీన్ లోపం వల్ల కలిగే వ్యాధి**
ఎ. క్యాషియార్కర్ బి. మెరాస్మస్
సి. స్థూలకాయత్వం డి. క్షయ

**26. రాము అనే అబ్బాయికి చిన్న గాయం అయి, ఎంతకూ రక్తం గడ్డ కట్టటం లేదు. దీనిని నీవు ఏ విటమిన్ లోపం అని నిర్ధారిస్తావు?**
ఎ. విటమిన్-ఎ బి. విటమిన్-డి
సి. విటమిన్-కె డి. విటమిన్-ఇ

**27. ఈ క్రింది విటమిన్‌ను 'సన్‌షైన్ విటమిన్' అని అంటారు.**
ఎ. విటమిన్-ఎ బి. విటమిన్-బి
సి. విటమిన్-సి డి. విటమిన్-డి

**28. పోషకాహార లోపానికి కారణాలలో కానిది?**
ఎ. అనారోగ్యం బి. కావాలని తినకపోవడం
సి. ఆహారం వండే పద్ధతులపైన అవగాహన ఉండడం
డి. పోషక విలువల పట్ల అవగాహన లేకపోవటం

**29. స్థూలకాయత్వం పిల్లల్లో క్రింది సమస్యలు తలెత్తుతాయి.**
1. హృదయ సమస్యలు
2. కాలేయ సమస్యలు
3. మూత్రపిండ సమస్యలు
4. పిత్తాశయ సమస్యలు
ఎ. 1,2,3 బి. 2,3,4
సి. 1,3,4 డి. పైవన్నీ

**30. అరికాళ్ళ మంటలకు ఏ విటమిన్ లోపం అని సూచిస్తావు?**
ఎ. పాటోథెనిక్ ఆమ్లం
బి. ఆస్కార్బిక్ ఆమ్లం
సి. ఫోలిక్ ఆసిడ్
డి. సయనోకోబాలమిన్

**31. నీటిలో కరిగే విటమిన్స్‌లో కానిది**
ఎ. బి5 బి. సి
సి. డి డి. బి2

**32. ఎంజైమ్స్ లేని జీర్ణరసం**
ఎ. క్లోమరసం బి. పైత్యరసం
సి. జఠరరసం డి. లాలాజలం

**33. మెరాస్మస్ అనేది**
ఎ. ఇది ప్రొటీన్ లోపం వలన కలుగుతుంది
బి. ఇది కేలరీల లోపం వలన కలుగుతుంది.
సి. ఎ & బి
డి. అధిక కేలరీలు నిరంతరం తీసుకోవటం వల్ల కలుగుతుంది.

**34. క్లోమము నుండి విడుదలయ్యే ఎంజైమ్స్**
ఎ. అమైలేజ్ బి. ట్రిప్సిన్
సి. లైపేజ్ డి. పైవన్నీ

**35. ఈ విటమిన్ లోపం వల్ల సంతానోత్పత్తి సమస్యలు తలెత్తుతాయి.**
ఎ. విటమిన్-ఎ బి. విటమిన్-డి
సి. విటమిన్-ఇ డి. విటమిన్-కె

**36. జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా ఈ క్రింది విటమిన్‌ను సంశ్లేషిస్తుంది.**
ఎ. బి3 బి. బి6
సి. బి12 డి. బి2

**37. లాలాజల అమైలేజ్ వేటిపైన చర్య జరుపుతుంది?**
ఎ. ప్రొటీన్స్ బి. క్రొవ్వులు
సి. కార్బోహైడ్రేట్స్ డి. పైవన్నీ

**జవాబులు :**
1)డి, 2)సి, 3)బి, 4)డి, 5)డి, 6)సి, 7)సి, 8)బి, 9)డి, 10)బి, 11)ఎ, 12)డి, 13)సి, 14)సి, 15)ఎ, 16)సి, 17)సి, 18)బి, 19)సి, 20)సి, 21)ఎ, 22)ఎ, 23)బి, 24)సి, 25)ఎ, 26)సి, 27)డి, 28)సి, 29)సి, 30)ఎ, 31)సి, 32)బి, 33)సి, 34)డి, 35)సి, 36)సి, 37)సి



చకినారపు
సతీష్ కుమార్,
సీనియర్ ఫ్యాకల్టీ

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారతదేశంలో ఎన్నికల సంస్కరణలు

**ఎన్నికల సంస్కరణలు:**

1. మనదేశ ఎన్నికల వ్యవస్థలో సాధారణ మెజారిటీ పద్ధతి విషయంలో ప్రత్యేక చట్టం తీసుకరావాల్సిన అవ సరముందని అనేక కమిటీలు సిఫార్సు చేశాయి. ప్రజాభిప్రాయానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నున్న సాధారణ మెజారిటీ పద్ధతి స్థానంలో దామాషా పద్ధతిని అనుసరిస్తే కొంత వరకు ఈ సమస్యను పరిష్కరించవచ్చు. ఈ పద్ధతిలో అభ్యర్థులతో సంబంధం లేకుండా పార్టీ ప్రాతిపదికన ఎన్నికలు నిర్వహిస్తారు.
2. ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని తగ్గించేందుకు గాను అమెరికా, జర్మనీ లాంటి ప్రజాస్వామ్య దేశాల్లో అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. అన్ని రాజ కీయ పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు దూరదర్శన్, ఆకాశవాణి వంటి ప్రభుత్వ మీడియా ద్వారా సమాన అవకాశాలను కల్పించాలి .
3. ఎన్నికల వ్యయానికి సంబంధించిన ముఖ్యమైన అంశా లను గుర్తించి ప్రభుత్వమే వాటిని రాజకీయ పార్టీలకు సమకూర్చడం మంచిది.
4. కంపెనీలు, వ్యాపార సంస్థలు అందజేసే ఎన్నికల విరాళాలను చెక్కుల రూపంలో ఇచ్చేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలి. విరాళాలకు రాజకీయ పార్టీలు రశీదులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.
5. ఎన్నికల ప్రచార సమయాన్ని తగ్గించాలి.
6. ఎన్నికల వ్యయాన్ని పర్యవేక్షించడానికి గాను వాచ్‌డాగ్ కమిటీలను నియమించాలి.
7. ఎన్నికల సమయంలో సమావేశాలను నిర్వహించు కోవడానికి అనువైన ప్రదేశాలను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలకు అక్కడ అవకాశమివ్వాలి.
8. పూర్తిస్థాయిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టాలి.
9. సాధ్యమయినంత వరకు లోకసభ మరియు రాష్ట్ర విధానసభకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి.
10. స్వతంత్రులు ఎక్కువగా పోటీచేయకుండా నియంత్రిం చేందుకు గాను సెక్యూరిటీ డిపాజిట్ను పెంచాలి.
11. ఓటర్లకు గుర్తింపు కార్డులను జారీ చేయాలి.
12. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడం.

ఎన్నికల సంస్కరణలకు సంబంధించి వివిధ కమిటీల సిఫార్సులు

**తార్కుండే కమిటి సిఫార్సులు:**

1. ఎన్నికల కమీషన్లో ముగ్గురు సభ్యులకు అవకాశం కల్పించి ఇది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా కొనసాగేలా చూడాలి.
2. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని అరికట్టి, అధికార యంత్రాంగం అధికార పార్టీ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించకుండా చూడటం.
3. ఎన్నికలు సేచ్ఛగా, న్యాయంగా, పారదర్శకంగా జరిగేటట్లు ఎన్నికల వ్యవస్థలో మార్పులు తేవాలి.
4. రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇవ్వటం పై ఆంక్షలు కొనసాగించాలి.
5. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులకు, ఓటర్లకు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పించాలి.
6. ఎన్నికల్లో ధన ప్రవహాన్ని నియంత్రించేందుకు గాను అభ్యర్థి చేసే వ్యయ పరిమితిని రెట్టింపు చేయాలి.

**పార్లమెంట్ సంయుక్త కమిటి సిఫార్సులు:**

1. ఎన్నికల సంఘం బహుళ సభ్యత్వం కలిగి ఉండాలి.
2. కేంద్ర ఎన్నికల సంఘానికి సహాయం చేసేందుకు ప్రాంతీయ ఎన్నికల అధికారులను నియమించాలి.
3. ఓటింగ్ వయోపరిమతిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించాలి.
4. ఎన్నికల తీరును పరిశీలించేందుకు గాను రాజ్యాంగ వేత్తలు, న్యాయకోవిధులతో కూడిన ఒక కమిటిని నియమించాలి.
5. ప్రభుత్వ మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలి.
6. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడరాదు.
7. పార్టీ ఫిరాయింపులను రాజ్యాంగ సవరణ ద్వారా నిషేదించాలి. వీటికి రాజకీయ పార్టీలను ఒప్పించి నమూనా ప్రవర్తనా నియమావళిని రూపొందించాలి.

**దినేష్ గోస్వామి కమిటి సిఫార్సులు:**

1. ఓటింగ్ విధానాన్ని మార్చాలి. ప్రస్తుత సాధారణ మెజారిటీ విధానానికి బదులు అనురూప ప్రాతినిధ్య (Proportional Representation), జాబితా విధానాన్ని అమలు చేయాలి.
2. ఒకే అభ్యర్థి ఏకకాలంలో రెండుకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం ఉండకూడదు.
3. శాసనసభకు పోటీచేసే అభ్యర్థుల వయసు 21 సంవత్సరలకు, శాసన మండలికి పోటీచేసే అభ్యర్థుల వయసు 25 సంవత్సరాలకు తగ్గించాలి.




4. ఎన్నికలలో అధికార యంత్రాంగం వినియోగం, రవాణా, మీడియా, నిధుల వినియోగం తదితర అంశాలపై నమూనా ప్రవర్తనా నియమావళిని రూపొందించాలి.
5. ఎన్నికల ప్రక్రియతో సంబంధం గల అధికారుల, ఇతర ఉద్యోగుల బదిలీ పై నిషేధం ఉండాలి.
6. రక్షణ దళాల పారామిలటరీ సిబ్బంది, రాయబారులు వారి ఓట్లను వారి ప్రతినిధులు వేసే అవకాశం కల్పించాలి.
7. ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల సంఘమే అంచనా వేయాలి. ఎన్నికల వివాదాలను అడక్ న్యాయ మూర్తుల సహకారంతో త్వరితంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి.
8. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో సంస్కరణలు తేవాలి.
9. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఉపయోగంలోకి తేవాలి.

**ఎన్నికల కమీషన్ సిఫార్సులు:**

1. రాజకీయ పార్టీలు సక్రమంగా, ప్రజాస్వామ్యబద్దంగా పనిచేసేటట్లు చూడటానికి గాను పార్లమెంట్ ఒక ప్రత్యేక చట్టం చేయాలి.
2. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచడానికి గాను ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెలల్లో వాటిని సవరించాలి.
3. పార్లమెంట్, శాసనసభల్లో గల మొత్తం స్థానాల్లో 50 శాతం ప్రస్తుతం అవలంభిస్తున్న ప్రాతినిధ్య విధానం ద్వారా ఎన్నికైన అభ్యర్థులతో, మిగతా 50 శాతం స్థానాలను రాజకీయ పార్టీలు పొందే ఓట్ల శాతాన్ని బట్టి భర్తీ చేయాలి.
4. ఎన్నికల మెటిరియల్ ముద్రణ కింద, ఎన్నికల ఏజెంట్లకు చెల్లించే మొత్తం కింది అభ్యర్థులకయ్యే ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే భరించాలి.
5. రాజకీయ పార్టీల జమా, ఖర్చులను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయాలి.
6. ఎన్నికల్లో పోటీచేసే స్వతంత్రులు ఒకసారి మొత్తం ఓటర్ల సంఖ్యలో కనీసం 10 శాతం ఓట్లయినా సంపాదించుకోలేని పక్షంలో తరువాత జరిగే ఎన్నికల్లో వారిని పోటీ చేయనీయరాదు.
7. ఎన్నికలు జరగడానికంటే ముందు రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి.

**జస్టిస్ జీవను రెడ్డి కమిటి సిఫార్సులు:**

1. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ టికెట్తో గెలు పొందిన సభ్యుడు సంబంధిత సభ రద్దయ్యే వరకు అదే పార్టీలో కొనసాగాలి. లేదా తనకు తానుగా రాజీనామా చేయాలి.
2. స్వతంత్రుల సెక్యూరిటీ డిపాజిట్ను పదిరెట్లు పెంచాలి.
3. సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు గాను మరో 138 సీట్లను పెంచాలి.
4. సంబంధిత సభ కాలపరిమితిలో రాజకీయ పార్టీల చీలికలు విలీనాలను పూర్తిగా నిషేదించాలి.

**ఇంద్రజిత్ గుప్తా కమిటీ సిఫార్సులు:**

1. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థులకు 5 లక్షల రూపా యలు, శాసనసభకు పోటీచేసే అభ్యర్థులకు 80 వేల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి ద్వారా వస్తు పరమైన సహకారాన్ని అందించాలి. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేయాలి.
2. ప్రతి పార్లమెంట్ సభ్యుడికి పార్లమెంట్ ప్రాంత అభివృద్ధికి ఇచ్చే 2 కోట్ల రూపాయల మొత్తం నుంచి 20 లక్షల రూపాయలను కేటాయించాలి.
3. అన్ని రాజకీయ పార్టీలు తమ జమా, ఖర్చులకు సంబంధించిన లెక్కలను ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను శాఖకు సమర్పించాలి
4. అన్ని రాజకీయ పార్టీలు 10 వేల పైబడి వచ్చే డొనేషన్లను / విరాళాలను చెక్కుల రూపంలో మాత్రమే తీసుకోవాలి.
5. ఎన్నికల ప్రచారం పై పరిమితులను విధించాలి.
6. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్తో కలిసి ఎన్నికల ఖర్చు పై చేసే పున:సమీక్షను కొనసాగించాలి.

ఈ విధంగా ఎన్నికల వ్యవస్థలోని లోపాలను సవ రించడానికి వివిధ కమిటీలు వివిధ సిఫార్సులను చేశాయి. గతంతో పోలిస్తే ఎన్నికల నిర్వహణలో ప్రస్తుతం కొంత శాస్త్రీయత నెలకొన్నదని చెప్పవచ్చు. అయితే ఈ కమిటీలు చేసిన కొన్ని సిఫార్సులు మాత్రమే అమలుకు నోచుకున్నాయి. భవిష్యత్‌లోనైనా మిగతా సిఫారసులు అమలుకి నోచుకోగలిగితే భారత ప్రజాస్వామ్యానికి చుక్కాని వలె ఉన్న ఎన్నికల ప్రక్రియ విజయవంతమై అంతిమంగా ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందని ఆశించవచ్చు.

**ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం**

ఆదిమ సమాజాల్లో సైతం ప్రజాస్వామ్య ఆనవాళ్ళు ఉన్నా దేశాల పరిస్థితులను బట్టి ప్రజాస్వామ్యం రూపాం తరం చెందుతూ వస్తోంది. పాలకుల నిరంకుశ పోకడల పై పోరాటం నుంచి ఆధునిక ప్రజాస్వామ్యం ఉద్భవిం చింది. ముఖ్యంగా ఫ్రెంచి, అమెరికన్ విప్లవాలు ప్రజా స్వామ్య వ్యవస్థకు ఊపిరిపోశాయి. 19వ శతాబ్దం చివరి నుంచి ఐరోపాలో ప్రజాస్వామ్యం వికసించనారంభిం చింది. 20వ శతాబ్దం నుంచి ప్రపంచంలో పలు ప్రాంతా లకు ప్రజాస్వామ్య పాలన విస్తరించింది. చట్టబద్ధపాలన, వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వేచ్ఛ, వయోజన ఓటు హక్కు, స్వేచ్ఛగా న్యాయంగా ఎన్నికలు జరిపించడం, విధాన రూపకల్పనలో పౌర సమాజానికి సముచిత పాత్ర ప్రజాస్వామ్య ప్రమాణాల పాటింపు అనేవి ఆధునిక ప్రజా స్వామ్య విశిష్ట లక్షణాలు. కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ మానవ వ్యక్తిత్వం వికసించడానికి అనువైన వాతావ రణాన్ని సృష్టించగలిగేది ప్రజాస్వామ్యం ఒక్కటే. అందు వల్ల ఏటా సెప్టెంబరు 15వ తేదీని అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా జరపాలని 2007లో ఐక్య రాజ్య సమితి నిశ్చయించింది. ఆ రోజు ప్రజల్లో ప్రజా స్వామ్య ఆవశ్యకత గురించి చైతన్యం పెంచడానికి అన్ని దేశాలు, సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది.

ప్రస్తుతం వివిధ కారణాల వల్ల ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. పరిపా లనలో ప్రజల భాగస్వామ్యం పోనుపోను తగ్గిపోతోంది. ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ ప్రకారం 2020లో 49.4 శాతం ప్రపంచ జనాభా ఏదో ఒక రూపంలో ప్రజా స్వామ్యాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాల్లోనూ సామాజిక, ఆర్థిక అంతరాలు పెచ్చుమీరుతూ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ దేశాల్లో ఆర్థిక అసమానతలు, జాతి దుర్విచక్షణ, వలస దారులపై అసహనం, విద్వేషంతో హింసకు పాల్పడటం వంటివి ఎక్కువయ్యాయి. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో నేడు కేవలం ఒక శాతం అతి సంపన్నుల చేతిలో 60 శాతం నుంచి 70 శాతం దాకా సంపద పోగుపడిందని 'ఆక్స్ఫామ్' సంస్థ అసమానతల నివేదిక వెల్లడించింది. అసమానతలను తొలగించి ప్రజలకు సమాన రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక సాధికారతను సమకూర్చుకపోతే ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతుందని హెచ్చరించింది. భారత్లో ఓటర్లకు గతంలో నిరంకుశ పాలకులను అధికారం నుంచి సాగనంపిన చరిత్ర ఉంది. విధాన రూపకల్పన మొదలు పరిపాలన వరకు ప్రతి దశలో పౌరులు చురుగ్గా పాలుపంచుకున్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.



Dr. P. Harish,
Director
Perfect
Academy,
Hyderabad.

## డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



### భారతదేశం ఖనిజాలు

**ముడి చమురు / పెట్రోలియం / రాతినూనె :**

- ఇది ఒక హైడ్రో కార్బన్. ప్రధానంగా అవక్షేప శిలలో లభ్యమగును.
- దేశంలో తొలి ముడి చమురు బావి : మాకుమ్ (అసోం)లో గుర్తించగా, మొట్టమొదటి పూర్తిస్థాయి ముడి చమురు బావిని దిగ్భాయ్ (అస్సోం) లో కనుగొన్నారు.
- దేశంలో ముడి చమురు ఉత్పత్తిలో :
  1. మహారాష్ట్ర, 2) గుజరాత్ (3) అసోం (4) తమిళనాడు, (5) ఆంధ్రప్రదేశ్ (6) త్రిపుర (7) రాజస్థాన్

విస్తరణ :

- మహారాష్ట్ర – బొంబే హై (అవతీర క్షేత్రం), పన్నా, ముక్తా, నీలిమ, బస్సైన్ & సాల్ శెట్టి.
- గుజరాత్ – అంకలేశ్వర్ (జవహర్‌లాల్ నెహ్రూ ముడి చమురు బావి) మేసిన, కల్లోల్, టూనిజ్, అలియాబాట్
- అస్సోం – మాకుమ్, దిగ్భాయ్, శివసాగర్, రుద్రసాగర్, మొరాన్, హుగ్రీజన్ & లక్వా
- తమిళనాడు – నారీమన్ (కావేరి నది తీరంలో)
- ఆంధ్రప్రదేశ్ – కె.జి. బేసిన్ (కృష్ణా, గోదావరి)
- త్రిపుర – బారముర, దేవ్ టముర
- రాజస్థాన్ – రాజేశ్వరి, సరస్వతి

**ముడి చమురు శుద్ధి కర్మాగారాలు :**

ప్రస్తుతం దేశంలో 19 రిఫైనరీలు ఉన్నాయి.

1. దిగ్భాయ్ – అసోం (దేశంలో తొలి రిఫైనరి)
2. బోంగైగావ్ – అసోం
3. నూన్ మతి – అసోం
4. నుమాల్ గిరి – అసోం
5. బరౌని – బీహార్
6. మధుర – ఉత్తరప్రదేశ్
7. పానిపట్ – కర్నాల్ (హర్యానా)
8. కోయని – గుజరాత్ (ప్రభుత్వ సెక్టార్‌లో గల పెద్ద రిఫైనరి)
9. ట్రాంబే – ముంబయ్ (హెచ్.పి.సి.ఎల్. ఆధ్వర్యంలో)
10. ట్రాంబే – ముంబయ్ (బి.పి.సి.ఎల్. ఆధ్వర్యంలో)
11. మంగుళూరు – కర్ణాటక (ఉమ్మడి సెక్టార్ లోని ఏకైక రిఫైనరి)
12. కొచ్చిన్ – కేరళ
13. చెన్నై – తమిళనాడు
14. విశాఖ – ఆంధ్రప్రదేశ్
15. తాటిపాక – తూర్పు గోదావరి
16. హల్దియా – పశ్చిమ గోదావరి
17. బీనా – మధ్యప్రదేశ్
18. రిలయన్స్ రిఫైనరి – జామ్ నగర్ (గుజరాత్) (ప్రపంచంలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరి ఇది)
19. ఈ.యస్.యస్.ఏ.ఏ.ఆర్. – జామ్ నగర్ (గుజరాత్)
20. పారాదీప్ – ఒరిస్సా

**ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ముఖ్య ఖనిజాలు :**

గెలాక్సీ గ్రానైట్– చీమకుర్తి (ప్రకాశం)

పలకరాయి – మార్కాపురం (ప్రకాశం)

బ్లాక్ గ్రైనెట్/డయాబేస్ – కుప్పం (చిత్తూరు)

షాబాద్ రాళ్ళు / నాపరాళ్ళు – జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, బేతంచర్ల (కర్నూలు)




**1. బంగాళాఖాతంలో ఏర్పడి తెలుగు రాష్ట్రాలను గడగడలాడిస్తున్న తుఫానుకు 'మెంతా' అనే పేరును థాయిలాండ్ దేశం పెట్టినది. అయితే ఆ దేశ భాషలో మొంతా అనగా**

1. అందమైన ముఖం గల అమ్మాయి
2. అందమైన ప్రాంతం గల నాగరికత
3. అందమైన ముఖ పుస్తకం
4. అందమైన సువాసన గల పుష్పము.

**2. మెలిసా అనే హరికేన్ ఏ ప్రాంతంలో సంభవిస్తుంది?**

ఎ. కరేబియన్ దీవులు

బి. అట్లాంటిక్ మహాసముద్రం

సి. జమైకా దేశం

1. ఎ మాత్రమే  2. ఎ మరియు బి
3. ఎ, బి మరియు సి  4. బి మరియు సి

**3. బర్నవాపర వన్య ప్రాణుల అభయారణ్యం ఎక్కడ ఉంది?**

1. మహారాష్ట్ర  2. ఛత్తీస్‌ఘడ్
3. కర్ణాటక  4. కేరళ

**4. జి1 టాగ్ (భౌగోళిక గుర్తింపు) ఉన్న ఇండీ (కర్ణాటక) మరియు పులియంకుడి (తమిళనాడు) నిమ్మకాయలు ఏ దేశానికి ఎగుమతి చేస్తున్నారు?**

1. యునైటెడ్ కింగ్‌డమ్  2. రష్యా
3. చైనా  4. యునైటెడ్ అరబ్ ఇమ్రిట్స్

**5. 2025 సెప్టెంబరులో భారతదేశంలో రామ్‌సార్ సైట్‌లో చేర్చిన చిత్తడినేలలు ఏవి?**

ఎ. గోకుల్ జలాశయ  బి. మేనార్ వెట్ ల్యాండ్

సి. ఉదయ్‌పూర్ జీల్  డి. ఖిచాన్ చిత్తడి నేల

1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ మరియు సి  4. బి మరియు డి

**6. యునెస్కో గుర్తించిన 13వ బయోస్పియర్ రిజర్వ్ ఏది? ఎక్కడ ఉంది?**

1. నోక్రిక్ బయోస్పియర్ రిజర్వు – మేఘాలయ
2. నందాదేవి బయోస్పియర్ రిజర్వు – ఉత్తరాఖండ్
3. పన్నా బయోస్పియర్ రిజర్వు – మధ్యప్రదేశ్
4. కోల్డ్ డెజార్ట్ బయోస్పియర్ రిజర్వు – హిమాచల్‌ప్రదేశ్

**7. సావల్ కోట్ జల విద్యుత్ ప్రాజెక్టు ఏ నది మరియు ఎక్కడ ఉన్నది?**

1. సట్లెజ్ – హిమాచల్ ప్రదేశ్
2. చీనాబ్ – జమ్ముకాశ్మీర్
3. రావి – పంజాబ్
4. బియాస్ – హిమాచల్ ప్రదేశ్

**8. భారతదేశం మరియు భూటాన్ దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టు ఏది?**

1. డార్జిలింగ్ జల విద్యుత్ ప్రాజెక్టు
2. సావల్‌కోట్ జల విద్యుత్ ప్రాజెక్టు
3. కోసి జల విద్యుత్ ప్రాజెక్టు
4. బైహెతాన్ జల విద్యుత్ ప్రాజెక్టు

**9. అసోంలో ఖాజిరంగా నేషనల్ పార్క్‌లోని ఏనుగుకి పుట్టినటువంటి ఏనుగు పిల్లకి ఏమని పేరు పెట్టారు?**

1. వాత్సల  2. ముఖి
3. మాయబీబి  4. నిర్వా

**10. ఇటీవల కాలంలో భారీ విస్ఫోటనం సంభవించిన 'కిలోవెయా' అగ్ని పర్వతం ఏ ప్రాంతంలో ఉంది?**

1. ఇటలీ  2. హవాయి
3. సిసిలి  4. యుగోస్లేవియా

**11. లవంగాలు మొక్క యొక్క ఏ భాగం నుండి తీస్తారు?**

1. కాండము  2. వేర్లు
3. బెరడు
4. పూల మొగ్గలు

**జవాబులు :**

1)4, 2)3, 3)2, 4)1, 5)3, 6)4, 7)2, 8)1, 9)3, 10)2, 11)4



**పాదం సుధాకర్**

ఫ్యాకల్టీ:9849972622

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING ANALOGY

1Q. 7 : 50 : : 17 : ? Select the related number from the given alternatives.

(A) 290  (B)118

(C) 324  (D)288

Solution:(D) 288

Explanation:The relationship is that 7 × 7 = 49

and adding 1 gives 50

Similarly, 17 × 17 = 289

and subtracting 1 gives 288.

2Q.Select the related number from the given alternatives. 27 : 125 : : 64 : ?

(A) 517  (B)273

(C) 216  (D)162

Solution:(C) 216

Explanation:The relationship is that 27 = $3^3$ i.e (3x3x3)

The relationship is that 125 = $5^3$ i.e(5x5x5)

Similarly, 64 = $4^3$ (4x4x4)

Finally, so the answer is 216 =$6^3$ (6x6x6)

3Q.Select the related number from the given alternatives. 8 : 62 : : 9 : ?

(A)79  (B) 64

(C) 18  (D) 81

Solution:(A) 79

Explanation:The relationship is that 8 × 8 = 64

adding 2 gives 62.

Similarly,

9 × 9 = 81 and subtracting 2 gives 79.

4Q. 125 : 5 : : 64 : ? Select the related number from the given alternatives.

(A) 8  (B) 32

(C) 2  (D) 4

Solution:(D) 4

Explanation:The relationship is that 125 ÷ 25 = 5and 64 ÷ 16 = 4.

5Q. Select the related number from the given alternatives. 6 : 8 : : 3 :?

(A)2  (B)4

(C)8  (D) 6

Solution:(B) 4

Explanation:The relationship is that 6 × 1.33 = 8.

Similarly, 3 × 1.33 = 4.

6Q. Select the related number from the given alternatives. 583 : 488 : : 293 : ?

(A) 581  (B) 487

(C) 378  (D) 291

Solution:(C) 378

Explanation:The relationship is that 583 - 95 = 488.

Similarly, 293 - 95 = 378.

7Q. Select the related number from the given alternatives. 25 : 625 : : 35 : ?

(A) 1575  (B) 1205

(C) 875  (D) 635

Solution:(A) 1575

Explanation:The relationship is that 25 × 25 = 625.

Similarly, 35 × 45 = 1575.

8Q. 525 : 25 : : 315 : ? Select the related number from the given alternatives.

(A) 5  (B) 10

(C) 15  (D) 25

Solution:(C) 15

Explanation:The relationship is that 525 ÷ 21 = 25.

Similarly, 315 ÷ 21 = 15.

9Q. Select the related number from the given alternatives. 25 : 175 : : 32 : ?

(A)150  (B) 160

(C) 162  (D) 170

Solution:(B) 160

Explanation:The relationship is that 25 × 7 = 175.

Similarly, 32 × 5 = 160.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. జిల్లా స్థాయి పాలన సంస్కరణల (పౌరుల భాగస్వామ్యం, ప్రణాళిక, ఫిర్యాదుల పరిష్కారం) కోసం భారత ప్రభుత్వం 2025 అక్టోబర్ ప్రారంభంలో ఈ క్రింది కార్యక్రమాలలో దేనిని ప్రారంభించింది?**
ఎ) పిఎం-సేతు
బి) సంకల్ప్ సే సిద్ధి
సి) ఆయుష్మాన్ భారత్ 3.0
డి) జిల్లా డిజిటల్ బూస్ట్
సమాధానం: బి) సంకల్ప్ సే సిద్ధి

**2. సైక్లోన్ మోంతా అని పేరు పెట్టిన దేశం ఏది?**
ఎ) భారతదేశం బి) బంగ్లాదేశ్
సి) థాయిలాండ్ డి) మయన్మార్
సమాధానం: సి) థాయిలాండ్

**3. పశ్చిమ ఆస్ట్రేలియా ప్రాంతంలో ఉష్ణమండల తుఫానులను ఏమని పిలుస్తారు?**
ఎ) హరికేన్ బి) టైఫూన్
సి) సైక్లోన్ డి) విల్లీ-విల్లీ
సమాధానం: డి) విల్లీ-విల్లీ

**4. థాయ్ భాషలో "మొంత" అంటే ఏమిటి?**
ఎ) బలమైన గాలి
బి) సువాసనగల పువ్వు
సి) భారీ వర్షం
డి) చీకటి మేఘాలు
సమాధానం: బి) సువాసనగల పువ్వు

**5. 2005 స్థాయిల నుండి 2030 నాటికి GDPలో ఉద్గారాల తీవ్రతను ఎంత శాతం తగ్గించాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది?**
ఎ) 35% బి) 40%
సి) 45% డి) 50%
సమాధానం: సి) 45%

**6. 2030 నాటికి ISA ఎంత సౌర పెట్టుబడిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది?**
ఎ) $ 500 బిలియన్లు బి) $ 750 బిలియన్లు
సి) $1 ట్రిలియన్ డి) $ 1.5 ట్రిలియన్లు
సమాధానం: సి) $ 1 ట్రిలియన్

**7. 8వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల అమలు తేదీ?**
ఎ) 1 జనవరి 2025
బి) 1 జనవరి 2026
సి) 1 ఏప్రిల్ 2026
డి) 1 జూలై 2026
సమాధానం: బి) 1 జనవరి 2026

**8. మొబైల్ ఫోన్ తయారీదారుగా భారతదేశం ప్రపంచ ర్యాంక్ ఎంత?**
ఎ) 1వ అతిపెద్దది బి) 2వ అతిపెద్దది
సి) 3వ అతిపెద్దది డి) 4వ అతిపెద్దది
సమాధానం: బి) 2వ అతిపెద్దది

**9. జ్ఞాన్ భారత మిషన్‌కు నోడల్ మంత్రిత్వ శాఖ ఏది?**
ఎ) విద్యా మంత్రిత్వ శాఖ
బి) సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
సి) ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి మంత్రిత్వ శాఖ
డి) సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
సమాధానం: బి) సాంస్కృతిక మంత్రిత్వ శాఖ

**10. ప్రపంచంలో మొట్టమొదటి యెన్-పెగ్డ్ స్టేబుల్ కాయిన్‌ను ప్రారంభించిన దేశం ఏది?**
ఎ) చైనా బి) దక్షిణ కొరియా




సి) జపాన్ డి) సింగపూర్
సమాధానం: సి) జపాన్

**11. 2025 అక్టోబర్‌లో 22వ ASEAN-భారత్ శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది?**
ఎ) థాయిలాండ్ బి) ఇండోనేషియా
సి) మలేషియా డి) సింగపూర్
సమాధానం: సి) మలేషియా

**12. ఏ సంవత్సరాన్ని ఆసియాన్-భారతదేశం సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించారు?**
ఎ) 2025 బి) 2026
సి) 2027 డి) 2028
సమాధానం: బి) 2026

**13. తూర్పు ఆసియా సమ్మిట్ మారిటైమ్ హెరిటేజ్ ఫెస్టివల్ ఎక్కడ జరుగుతుంది?**
ఎ) కొచ్చి, కేరళ
బి) లోథాల్, గుజరాత్
సి) గోవా
డి) పోర్ట్ బ్లెయిర్, అండమాన్
జవాబు: బి) లోథాల్, గుజరాత్

**14. 2025 లో ఏ దేశం ASEAN లో చేరింది?**
ఎ) పాపువా న్యూ గినియా
బి) తైమూర్-లెస్టే
సి) బంగ్లాదేశ్
డి) శ్రీలంక
జవాబు: బి) తైమూర్-లెస్టే

**15. IUCN ప్రకారం పశ్చిమ కనుమలలో ముప్పు పొంచి లేనిది ఏది?**
ఎ) పశ్చిమ కనుమలు
బి) మానస్ జాతీయ ఉద్యానవనం
సి) సుందర్బన్స్ జాతీయ ఉద్యానవనం
డి) కాజిరంగ జాతీయ ఉద్యానవనం
జవాబు: డి) కాజిరంగ జాతీయ ఉద్యానవనం

**16. సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఎన్ని దేశాలు సంతకం చేశాయి?**
ఎ) 62 బి) 67
సి) 72 డి) 77
సమాధానం: సి) 72

**17. సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సదస్సుపై సంతకం కార్యక్రమం ఎక్కడ జరిగింది?**
ఎ) జెనీవా, స్విట్జర్లాండ్
బి) న్యూయార్క్, యుఎస్ఎ
సి) హనోయ్, వియత్నాం
డి) బ్యాంకాక్, థాయిలాండ్
సమాధానం: సి) హనోయ్, వియత్నాం

**18. 2025 లో మరణానంతరం విజ్ఞాన రత్న అవార్డు ఎవరికి లభించింది?**
ఎ) ప్రొఫెసర్ సిఎన్ఆర్ రావు
బి) ప్రొఫెసర్ జయంత్ విష్ణు నార్లికర్
సి) ప్రొఫెసర్ యశ్ పాల్
డి) ప్రొఫెసర్ విక్రమ్ సారాభాయ్
జవాబు: బి) ప్రొఫెసర్ జయంత్ విష్ణు నార్లికర్

**19. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ) న్యూఢిల్లీ బి) ముంబై
సి) బెంగళూరు డి) చెన్నై
జవాబు: డి) చెన్నై

**20. ప్రపంచ భూభాగంలో అడవులు ఎంత శాతం విస్తరించి ఉన్నాయి?**
ఎ) 28% బి) 30%
సి) 32% డి) 35%
సమాధానం: సి) 32%

**21. GFRA 2025 ప్రకారం మొత్తం అటవీ ప్రాంతంలో భారతదేశం ప్రపంచ ర్యాంక్ ఎంత?**
ఎ) 7వ బి) 8వ
సి) 9వ డి) 10వ
సమాధానం: సి) 9వ

**22. AI- జనరేటెడ్ కంటెంట్‌ను నియంత్రించడానికి ఏ చట్టాన్ని సవరించనున్నారు?**
ఎ) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000
బి) డిజిటల్ ఇండియా చట్టం, 2021
సి) సైబర్ సెక్యూరిటీ చట్టం, 2020
డి) డేటా ప్రొటెక్షన్ చట్టం, 2023
సమాధానం: ఎ) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000

**23. సూపర్ కంప్యూటర్లతో పోలిస్తే క్వాంటం ఎకోస్ అల్గోరిథం ఎన్ని రెట్లు వేగంగా ఉంటుంది?**
ఎ) 10,000 సార్లు బి) 11,000 సార్లు
సి) 12,000 సార్లు డి) 13,000 సార్లు
సమాధానం: డి) 13,000 సార్లు

**24. 2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి ఏ నగరం సిఫార్సు చేయబడింది?**
ఎ) ముంబై బి) ఢిల్లీ
సి) అహ్మదాబాద్ డి) బెంగళూరు
సమాధానం: సి) అహ్మదాబాద్

**25. గ్లోబల్ యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సర్వైలెన్స్ రిపోర్ట్ 2025 ను ఏ సంస్థ విడుదల చేసింది?**
ఎ) ప్రపంచ బ్యాంకు
బి) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)
సి) ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం
డి) ఆరోగ్యానికి ప్రపంచ నిధి
సమాధానం:
బి) ప్రపంచ ఆరోగ్య సంస్థ



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

# విద్య, ఉద్యోగ సమాచారం




### ఇంటర్ పబ్లిక్ పరీక్షల టైం టేబుల్

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి, సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21 వరకు జరుగుతాయి.

**ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షల టైం టేబుల్**

ఫిబ్రవరి 25న పార్ట్ 1 (సెకండ్ లాంగ్వేజ్ 1)
ఫిబ్రవరి 27న పార్ట్ 2 ఇంగ్లీష్ పేపర్ 1
మార్చి 2న మ్యాథ్స్ 1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్
మార్చి 5న మ్యాథ్య్ పేపర్ 1బీ, జువాలజీ, హిస్టరీ 1
మార్చి 9న ఫిజిక్స్, ఎకానమిక్స్ 1
మార్చి 3న కెమిస్ట్రీ, కామర్స్
మార్చి 17న మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ 1

**ఇంటర్ సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల టైం టేబుల్**

ఫిబ్రవరి 26: పార్ట్ 2 (సెకండ్ లాంగ్వేజ్ 2)
ఫిబ్రవరి 28: పార్ట్ 1 - ఇంగ్లీష్ పేపర్ 2
మార్చి 3: మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్-2
మార్చి 6: మ్యాథ్య్ పేపర్ 2బీ, జువాలజీ, హిస్టరీ-2
మార్చి 10: ఫిజిక్స్, ఎకానమిక్స్-2
మార్చి 13: కెమిస్ట్రీ, కామర్స్-2
మార్చి 16: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ - 2
మార్చి 18: మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ 1

### జేఈఈ మెయిన్ తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్-2026) తొలి విడత పరీక్షకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. నవంబర్ 27, 2025వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, అప్లికేషన్ ఫీజు చెల్లింపు గడువు ఉంది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 మధ్య నిర్వహిస్తారు. జేఈఈ మెయిన్ పరీక్షలను తెలుగు, ఇంగ్లీష్‌లతో సహా మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తారు. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాయ వచ్చు. రెండింటిలో బెస్ట్ ర్యాంకును అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు 2026 ఏప్రిల్‌లో జరగనున్నాయి.

### విశ్వ విజేత

ఐదు దశాబ్దాల కల నెరవేరింది. మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు నూతన చాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో నెగ్గిన హర్మన్‌ప్రీత్ సేన మొట్ట మొదటిసారిగా వరల్డ్ కప్‌ను అందుకుంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా షఫాలీ వర్మ, ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా దీప్తి శర్మ ఎంపికయ్యారు.

